## క్లుప్తంగా

### ల్యాప్‌టాప్ అందజేత



విద్యార్థికి ల్యాప్‌టాప్ అందిస్తున్న కలెక్టర్

ఖమ్మంసహకారనగర్: హెల్పింగ్ హ్యాండ్ సంస్థ సభ్యుల ఆర్థిక సహకారంతో జేఎన్టీయూ హైదరాబాద్‌లో మొదటి సంవత్సరం మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ చదువుతున్న వైరాకు చెందిన పేద విద్యార్థి తెలగారపు రామకృష్ణకు కలెక్టర్ వీ.పీ.గౌతమ్ చేతుల మీదుగా ల్యాప్‌టాప్‌ను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హెల్పింగ్ హ్యాండ్ సంస్థ సభ్యులు అయిన చావా రమేష్‌బాబు, ఏపూరి నాగేశ్వరరావు, ఓ.ప్రభావతి, మద్దినేని ప్రసాదరావు, కాంపాటి చలపతిరావు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వైవీని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కుటుంబ సభ్యులు యలమద్ది వెంకటేశ్వర్లు, వెలిశెట్టి నరసింహారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి సంతాపం

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మాజీ సుడా డైరెక్టర్ పల్లా కిరణ్ తల్లి సుశీల(63) ఇటీవల మృతి చెందగా.. గురువారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వారి నివాసానికి వెళ్లి సంతాపం వ్యక్తం చేశారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ పల్లా రోజ్ లీన, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, రుద్ర ప్రదీప్ ఉన్నారు.

### 'రాయల' పరామర్శ

నేలకొండపల్లి: మండలంలోని సదాశివాపురంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ ఉప సర్పంచ్ మేళ్లచెరువు నాగేశ్వరరావును రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు. అలాగే ఓ చిన్నారి పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని ఆశీర్వదించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎంపీటీసీ బొందయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యండ్రాతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### నిత్యావసరాల పంపిణీ



నిత్యావసరాలు అందిస్తున్న సేవా సమితి సభ్యులు

నేలకొండపల్లి: మండలంలోని ఆచార్లగూడెం, రాజేశ్వరపురం, మల్లేపల్లి గ్రామాలకు చెందిన ముగ్గురు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. వీరి బాధలను గుర్తించి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను ఎన్టీఆర్ సేవా సమితి సభ్యులు గురువారం అందించారు. ఈ సందర్భంగా సమితి మండల అధ్యక్షుడు జీ.వీ.ఆర్. మాట్లాడుతూ.. ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. పసుపులేటి సతీష్, శివ, నవీన్, అబ్దుల్, వి.శ్రీను, రాము, ఎం.శ్రీకాంత్ పాల్గొన్నారు.

### జార్జిరెడ్డి వర్ధంతి

నేలకొండపల్లి: జార్జిరెడ్డి జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్పించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ డిమాండ్ చేశారు. గురువారం నేలకొండపల్లి ప్రభుత్వ హాస్టల్‌లో జార్జిరెడ్డి వర్ధంతిని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు విడుదల చేయాలని, వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాగర్, రామకృష్ణ, రామ్‌కుమార్ పాల్గొన్నారు.

### విజ్ఞాన యాత్రలో గురుకుల విద్యార్థినులు



బౌద్ధక్షేత్రం వద్ద విద్యార్థులు

నేలకొండపల్లి: మండలంలోని సింగారెడ్డిపాలెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు విజ్ఞాన యాత్రను విజయవంతంగా పూర్తి చేశారు. గురుకుల పాఠశాల పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన సందర్భంగా యాత్రకు నిధులు మంజూరు కావడంతో హైదరాబాద్, వరంగల్‌లోని పలు ఆధ్యాత్మిక కేంద్రాలు, కట్టడాలు, వివిధ పార్కులను వీక్షించారు. వారం రోజుల తర్వాత గురువారం పాఠశాలకు చేరుకున్నట్లు ప్రిన్సిపాల్ ప్రమీలా తెలిపారు.

### నగరంలో సినిమాలు

| | |
|---|---|
| తిరుమల | ది ఫ్యామిలీ స్టార్ |
| వినోద | టిల్లు2 |
| సాయిరాం | బడే మియా చోటే మియా |
| ఆదిత్య | గీతాంజలి |
| శ్రీనివాస | మంజుమ్మల్ బాయ్స్ |
| సుందర్ | లవ్ గురూ |

- ఖమ్మంగాంధీచౌక్

# ఘనంగా ఈద్ ఉల్ ఫితర్



నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలు నెలపొడుపు రాకతో దీక్షను విరమించి గురువారం రంజాన్(ఈద్ ఉల్ ఫితర్) పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ఖురాన్ ప్రాముఖ్యతను వివరించగా.. ముస్లింలతో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రార్థనలో పాల్గొని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం నూతన వస్త్రాలు, నగదు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలతో పాటు సేమ్యాతో చేసిన ఖీర్‌ను బంధువులు, మిత్రులకు అందజేశారు. ముస్లింల రాకతో ఈద్గాలు, మసీదుల వద్ద సందడి వాతావరణం నెలకొంది.

– సాక్షి నెట్‌వర్క్



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నామ



ఈద్గాకు వస్తున్న ముస్లింలు



కామేపల్లి: పండితాపురం మసీదులో మతపెద్దను సన్మానిస్తున్న ముస్లింలు



బందోబస్తు పర్యవేక్షిస్తున్న ఏసీపీలు



ప్రవక్త బోధనలు వివరిస్తున్న మత పెద్ద



దువా చేస్తున్న చిన్నారులు



గొల్లగూడెం ఈద్గాలో ప్రత్యేక నమాజ్..



శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు



ప్రార్థనలో చిన్నారి



నేలకొండపల్లి: కోరట్లగూడెంలో శుభాకాంక్షలు తెలుపుతున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల



ఈద్గా వద్ద గాంధీ వేషధారణలో భిక్షాటన చేస్తున్న బాలుడు



ఖమ్మం మామిళ్లగూడెం: సేమియాలు పంపిణీ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఇన్సాఫ్ కమిటీ కార్యదర్శి ఎండీ సలాం



నేలకొండపల్లి: చెరువుమాధారంలో ఈద్గా వద్ద ముస్లింలు



ఖమ్మంరూరల్: మద్దులపల్లి దర్గా ప్రార్థనలో పాల్గొన్న తుంబూరు దయాకర్‌రెడ్డి



తిరుమలాయపాలెం: జింకలగూడెంలో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న దృశ్యం



కూసుమంచి: నాయకన్‌గూడెంలో శుభాకాంక్షలు తెలుపుతున్న గ్రామస్తులు

## సంక్షేమ పథకాలే బీజేపీకి శ్రీరామరక్ష

కామేపల్లి/రఘునాథపాలెం: ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీజేపీకి శ్రీరామరక్షగా నిలుస్తాయని, త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు దోహదపడుతాయని ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు అన్నారు. గురువారం మండలాల్లోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు సార్లు బీఆర్ఎస్, తాజాగా కాంగ్రెస్ మోసపూరిత మాటలకు బలై ప్రజలు ఇప్పుడు గోసపడుతున్నారన్నారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే గతంలో ఎన్నడూలేని విధంగా ఖమ్మం, దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం దేవస్థానాన్ని ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తానని చెప్పారు. అదేవిధంగా రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామం నుంచి చేరుకొమ్ము తండా వెళ్లే దారిలో ఉపాధి హామీ కూలీలను కలిసి కేంద్రంలో మోదీ మహిళలకు ఇస్తున్న పథకాలు అవి అమలవుతున్న తీరు గురించి వారికి వివరించారు. తండాల్లో ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం పథకాలను వివరించారు. కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జాలే శ్రీనుయాదవ్ నివాసానికి వెళ్లారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, ఖమ్మం జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు ఈర్లాల రాంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు పొట్టపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి బాలాజీ, ఎస్టీ మోర్చా నాయకులు హరీష్‌లతో పాటు నాయకులు ఐల నరేష్, నాగేశ్వరరావు, హరిలాల్, రమేష్, సన్నె ఉదయ్‌ప్రతాప్, అల్లిక అంజయ్య, చావా కిరణ్, పోట్లపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపాలెం: కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న వినోద్‌రావు

**ఇంటింటి ప్రచారం..**

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ ఖమ్మం జిల్లా అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ 45వ డివిజన్‌లో బీజేపీ పార్లమెంటరీ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ గెంటెల విద్యాసాగర్, 52వ డివిజన్‌లో బీజేపీ మహిళలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో రుద్రగాని మాధవ్, విజయలక్ష్మి, కొప్పుల లక్ష్మీనర్సింహారావు, దాసరి మధు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

### హామీలు అమలు చేయాలి

నేలకొండపల్లి: తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని చెన్నారం, అనాసాగారం గ్రామాల్లో రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు రుణమాఫీ, క్వింటా ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రచ్చా నరసింహారావు, పుసులూరి భాస్కర్‌రావు, పుల్లయ్య, తిరుమలి, ఎడ్ల తిరపతిరావు, పాపినేని వెంకటేశ్వర్లు, గుడవర్తి శ్రీనివాసరావు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం

తిరుమలాయపాలెం: తెలంగాణ రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం తిరుమలాయపాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జెండాను సంఘం మండల అధ్యక్షుడు తుల్లూరి నాగేశ్వరరావు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు వల్లపు కోటయ్య, కొమ్ము వెంకన్న, పచ్చిపాల లింగస్వామి, ఇప్పల నవీన్, మద్దినేని శ్రీనివాస్, కె.నాగేశ్వరరావు, బొజ్జ ముత్తయ్య, రాములు, వెంకటేష్ పాల్గొన్నారు.

## క్లాక్ రూమ్ ఎక్కడ సార్ ?!

**బస్టాండ్‌ల్లో సామగ్రి భద్రపర్చుకునేందుకు ప్రయాణికుల ఇక్కట్లు**

ఖమ్మంమయూరిసెంటర్: ప్రయాణికుల సౌకర్యార్థం కోసం రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో క్లాక్ రూమ్‌లను ఏర్పాటు చేస్తుంటారు. పట్టణ, నగర ప్రాంతాలకు వచ్చిన ప్రయాణికులు ఇతర పనుల కోసం బయటకు వెళ్లే సమయాన బస్టాండ్లలోని క్లాక్ రూమ్‌ల్లో లగేజీ భద్రపరుచుకుంటుంటారు. అయితే, ఖమ్మం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో మాత్రం క్లాక్‌రూమ్ లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే వారు, వచ్చేవారు నగరంలో పనుల కోసం బయటకు వెళ్తే సామగ్రి ఎక్కడ భద్రపర్చుకోవాలో తెలియక అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద బస్టాండ్‌లో క్లాక్‌రూమ్ లేకపోవడం ఏమిటని సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. కాగా, కొత్త బస్టాండ్ ప్రారంభించిన తొలినాళ్లలో అధికారులు క్లాక్‌రూమ్ ఏర్పాటు చేశారు. కానీ నిర్వాహకులు అద్దె చెల్లించలేక వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఆతర్వాత ఎవరూ క్లాక్ రూమ్ ఏర్పాటుపై శ్రద్ధ చూపలేదు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్‌తో పాటు పాత బస్టాండ్‌లోనూ క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.




గతంలో కొత్త బస్టాండ్‌లో వినియోగించిన క్లాక్‌రూమ్

### నేడు కరెంట్ కోత

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని ఇల్లెందు క్రాస్‌రోడ్ 33/11 సబ్ స్టేషన్ 11 కేవీ కవిరాజ్ నగర్ ఫీడర్‌కు ఉన్న ఎల్‌టీ లైన్ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-3 ఆపరేషన్స్ ఏఈ బీ.తావుర్యా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో కవిరాజ్‌నగర్ రోడ్ నంబర్ 9, 10లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

### 14 నుంచి కబడ్డీ పోటీలు

కూసుమంచి: శ్రీరామ నవమిని పురస్కరించుకుని మండలంలోని జీళ్లచెరువు గ్రామంలో ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు పొంగులేటి యువసేన ఆధ్వర్యాన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పూర్తి వివరాలకు 99668 88417, 98488 48567 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## పెద్దాస్పత్రిలో తరిగిపోతున్న వృక్ష సంపద



ఆస్పత్రి వెనుక భాగంలో ఏపుగా పెరిగిన టేకు మొక్కలు



ఆస్పత్రి విస్తరణ సమయాన కొట్టేసిన వాటిలో మిగిలిన కలప దుంగలు

ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని 60 ఏళ్ల క్రితం నిర్మించగా.. ఇప్పుడు 500 పడకలకు చేరింది. ఆస్పత్రి ఆవరణలో నాటిన మొక్కలు ఏపుగా ఎదగడంతో ఆహ్లాదకరంగా ఉండడమే కాక నీడను పంచుతున్నాయి. కానీ కొంత కాలంగా ఆస్పత్రిలో వృక్ష సంపద తరిగిపోతోంది. ప్రస్తుతం ఆస్పత్రి ఆవరణ 21 ఎకరాల్లో ఉండగా.. వెనుక భాగంలో ఏళ్ల క్రితం టేకు ప్లాంటేషన్ ఏర్పాటు చేశారు. ఆతర్వాత డయాగ్నస్టిక్ హబ్, రేడియాలజీ భవనాల నిర్మాణ సమయంలో కొన్ని టేకు చెట్లు కొట్టేశారు. కానీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో విలువైన కలప ఎవరు పడితే వారు తీసుకెళ్లారు. ఇదే అదనుగా గుర్తు తెలియని వ్యక్తులు కొన్ని చెట్లను కొట్టి కలప తీసుకెళ్లినట్లు తెలిసింది. విలువైన కలపను చెట్లను రక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవటంతో టేకు ప్లాంటేషన్ క్రమంగా తరిగిపోతోంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని టేకు చెట్లను సంరక్షించాల్సిన అవసరముంది.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే..

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గురువారం పూలే జయంతి వేడుకల సందర్భంగా ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బాల్య వివాహాలను నిషేధించడం, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన చేసిన పోరాటాలపై వివరించారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంసహకారనగర్: నివాళులర్పిస్తున్న తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం బాధ్యులు



ఖమ్మంసహకారనగర్: నివాళులర్పిస్తున్న టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి



నేలకొండపల్లి: మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో.. సొసైటీ బాధ్యుల నివాళి



ఖమ్మంవన్‌టౌన్: పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



ఖమ్మంవ్యవసాయం: జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు



కామేపల్లి: నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కే.వీ.కృష్ణారావును సన్మానిస్తున్న మహిళలు



తిరుమలాయపాలెం: కేవీపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో.. నివాళి



ఖమ్మం మామిళ్లగూడెం: జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..